# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :283 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేదీ: శనివారం 24-01-2026 | పేజీలు:4 వెల: 2.00


## కేబీఆర్ పార్క్ చుట్టూ సిగ్నల్ ఫ్రీ జంక్షన్

హైదరాబాద్,కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం నెలరోజుల్లో ప్రారంభం కానుంది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అనుమతితో, రూ. 1090 కోట్లతో ఈ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎన్‌జీటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సాయిల్ టెస్ట్ జరుపుతున్నారు. నిర్వాసితులకు టీడీఆర్ ఇచ్చేందుకు అంగీకరించారు. రెండేళ్లలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే సిగ్నల్ ఫ్రీ జంక్షన్ అందుబాటులోకి వస్తుంది అంటున్నారు.కేబీఆర్ పార్క్ ప్రాంతంలో ట్రాఫిక్ మామూలుగా ఉండదు. ఈ సమస్య పరిష్కారం కోసం కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని తీసుకున్న నిర్ణయం ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. మరో నెలరోజుల్లోగా ఈ పనులు ప్రారంభం అవుతాయని సమాచారం. ఈ ప్రాజెక్టుకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతి లభించడంతో పనులు త్వరలోనే మొదలవుతాయని భావిస్తున్నారు. రెండేళ్లలో ఈ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణం పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.ప్రస్తుతం ఈ ప్రతిపాదిత ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల నిర్మాణంలో భాగంగా నేల పరీక్షలు జరుగుతున్నాయి.

## రేషన్ కార్డుదారులకు పండగ లాంటి వార్త..



హైదరాబాద్,తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రేషన్ దుకాణాల ద్వారా కేవలం బియ్యం మాత్రమే కాకుండా, నిత్యావసర సరుకులను కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. వచ్చే ఏడాది నుంచి సన్న బియ్యంతో పాటు మరో ఐదు రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

సన్న బియ్యం పంపిణీపై రాజీ పడము

గురువారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని, లబ్ధిదారులకు మెరుగైన ఆహార ధాన్యాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ధాన్యం సేకరణలో రికార్డు.. రైతుల ఖాతాల్లోకి రూ. 18 వేలు కోట్లు కొనుగోలు వివరాలు: 2025–26 వానాకాలం సీజన్‌లో ఇప్పటి వరకు 71.70 లక్షల టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది.చెల్లింపులు: ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ. 18,000 కోట్లను జమ చేసినట్లు మంత్రి వివరించారు.సన్న రకాలు: సేకరించిన ధాన్యంలో 38.37 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకాలు ఉండటం విశేషం.బోనస్: సన్న బియ్యం పండించే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ. 500 బోనస్ ప్రక్రియ కూడా విజయవంతంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు అనుకూల విధానాల వల్లే ఇంత భారీ స్థాయిలో ధాన్యం సేకరణ సాధ్యమైందని ఆయన కొనియాడారు. సాంబ మసూరి, తెలంగాణ మసూరి వంటి మేలు రకం విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

## దావోస్ టూర్...బాబు మార్క్ రికార్డు

దావోస్: ఏపీ సీఎం చంద్రబాబు దావోస్ కి ప్రతీ ఏటా వెళ్తూ ఉంటారు. ఇది ఆయన గత పాతికేళ్లుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికి నాలుగు సార్లు సీఎం అయిన చంద్రబాబు తాను అధికారంలో ఉండగా ఏ రోజూ దావోస్ టూర్ ని మిస్ చేయలేదు, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ని విదేశీ వ్యాప్తంగా చాటడం పెట్టుబడులు ఆకర్షించడం అన్నది బాబు విధానంగా ఉంటూ వస్తోంది. ఇదిలా ఉంటే ఈ నెల 18న రాత్రి విజయవాడ నుంచి ఢిల్లీ కి వెళ్ళి అక్కడ నుంచి దావోస్ కి ప్రయాణం అయిన చంద్రబాబు నాలుగు రోజుల పాటు దావోస్ లో ఫుల్ బిజీగా గడిపారు. ఆయన ఎంతో మంది దేశ విదేశీ పారిశ్రామిక దిగ్గజాలతో భేటీలు వేశారు. అలాగే విదేశీ ప్రముఖులతో ఆయన సమావేశాలు జరిపి ఏపీ ప్రభుత్వ పాలసీల గురించి వారికి సోదాహరణంగా వివరించారు.

మొత్తం షెడ్యూల్ లో :

ముఖ్యమంత్రి చంద్రబాబు మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36 కు పైగా కార్యక్రమాలకు హాజరయ్యారు. అలాగే ఇజ్రాయెల్, యూఏఈ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో మూడు కీలక సమావేశాలు నిర్వహించారు. ఏపీ అభివృద్ధికి ఆయా దేశాల సాయం కోరారు. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, ఐబీఎం సీఈఓ అర్విండ్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి సమావేశాలు నిర్వహించి ఏపీలో ప్రాజెక్టుల గురించి వారితో చర్చించారు. అదే విధంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో నిర్వహించిన తొమ్మిదికి పైగా సెషన్స్ సమావేశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు.

గత ఏడాది పెట్టుబడులు :

ఇదిలా ఉంటే 2025లో జరిపిన దావోస్ పర్యటన ద్వారా ఇప్పటికే 2.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఏపీకి వచ్చాయని చంద్రబాబు చెప్పారు ఈసారి దాని కంటే కూడా బాగా టూర్ సాగిందని అన్నారు. దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక నుంచి ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామిక రంగ పోకడలు




పారిశ్రామిక వేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు ఉపకరించాయని బాబు ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఈ సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యవసాయం, టూరిజం వంటి రంగాల్లో ఏపీ సాధిస్తున్న విజయాలను వనరుల్ని సమర్ధంగా వివరించగలిగామని బాబు వెల్లడించారు.

ఏపీ బ్రాండ్ విస్తరణ :

దావోస్ తాజా టూర్ తో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ను మరింత విస్తరించేందుకు అవకాశాలు ఏర్పడ్డాయని బాబు చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా సదస్సు దోహదం చేసిందని ఆయన పేర్కొనడం విశేషం. ఇక చంద్రబాబు దావోస్ పర్యటన ముగిసింది. ఆయన అక్కడ నుంచి గురువారం భారత్ కి బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిముషాలకు హైదరాబాద్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు చేరుకుంటారు అని అధికార వర్గాలు వెల్లడించాయి. అక్కడి నుంచి అమరావతికి బయల్దేరుతారని అనంతరం అమరావతి సచివాలయంలో అధికారిక కార్యక్రమాలలో బాబు పాల్గొంటారని చెబుతున్నారు.

## ప్రపంచ శాంతికి ప్రమాదంగా మారుతున్న ట్రంప్ విధానాలు



వాషింగ్టన్:ప్రపంచ రాజకీయ యవనికపై మరోసారి ఉత్కంఠ రేగుతోంది. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న దూకుడు వైఖరి, వివాదాస్పద నిర్ణయాలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఒకప్పుడు ట్రంప్?కు అండగా నిలిచిన వర్గాల నుంచే ఇప్పుడు వ్యతిరేకత వ్యక్తమవుతుండటం గమనార్హం. ముఖ్యంగా ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సైతం ట్రంప్ విధానాలపై వ్యంగ్యాస్త్రాలు సంధించడం ఇప్పుడు హాట్ టాపిక్?గా మారింది.

మస్క్ 'పీస్' సెటైర్.. వైరల్ అవుతున్న వ్యంగ్యం

ఇటీవల దావోస్?లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వేదికగా గాజాలో 'శాంతి మండలి' ఏర్పాటుపై ట్రంప్ చేసిన ప్రతిపాదనలను ఎలాన్ మస్క్ తూర్పారబట్టారు. "ఇది శాంతి మండలి కాదు.. కేవలం ఒక ముక్క మాత్రమే" అంటూ మస్క్ చేసిన ట్వీట్ నెట్టింట సంచలనం సృష్టించింది. గ్రీన్?లాండ్, వెనెజువెలా వంటి ప్రాంతాలను ప్రస్తావిస్తూ.. శాంతి స్థాపన ముసుగులో భూకబ్జా రాజకీయాలు లేదా విస్తరణవాద ధోరణులు సాగుతున్నాయని మస్క్ పరోక్షంగా హెచ్చరించారు. ఇది ట్రంప్ తీసుకుంటున్న అంతర్జాతీయ నిర్ణయాల వెనుక ఉన్న అసంతృప్తిని స్పష్టం చేస్తోంది.

ప్రజాస్వామ్యమా వ్యక్తిగత అహంకారమా?

ట్రంప్ రాజకీయ శైలి ఎప్పుడూ వివాదాస్పదమే. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఆయన అనుసరిస్తున్న విధానాలు వాస్తవాలకు దూరంగా ఉండే ప్రకటనలుగా మారుతున్నాయి. ఇతర దేశాలను ఆర్థికంగా సైనికంగా భయపెట్టే ప్రయత్నం చేస్తోంది. అంతర్జాతీయ శాంతి ఒప్పందాలను పక్కన పెట్టడం ద్వారా సవాల్ చేస్తున్నారు. విమర్శకుల అభిప్రాయం ప్రకారం.. ట్రంప్ అమెరికా ప్రజాస్వామ్య సంప్రదాయాల కంటే తన వ్యక్తిగత అహంకారానికే పెద్దపీట వేస్తున్నారు. విదేశీ దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించకుండా ఏకపక్షంగా తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచాన్ని అస్థిరత వైపు నెడుతున్నాయి.

చరిత్ర పునరావృతమవుతుందా?

ప్రపంచ యుద్ధాలు ఒక్కరోజులో పుట్టవు. అతిజాతీయవాదం, బలాధికృత ప్రదర్శించాలనే తపన నెమ్మదిగా దేశాల మధ్య చిచ్చు పెడతాయి. ఒకప్పుడు ప్రపంచానికి ప్రజాస్వామ్య పాఠాలు నేర్పిన అమెరికా నేడు సామ్రాజ్యవాద ధోరణులతో సాగుతుండటం ప్రమాదకర సంకేతం. ట్రంప్ హయాంలో పెరిగిన డ్రోన్ దాడులు, వైమానిక దాడులు.. ఇతర దేశాలపై విధిస్తున్న సుంకాల బెదిరింపులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సైతం దెబ్బతీస్తున్నాయి.

వ్యవస్థాపకుల ఆశయాలకు విరుద్ధం

అమెరికా నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన జార్జ్ వాషింగ్టన్, థామస్ జెఫర్సన్, బెంజమిన్ ఫ్రాంక్లిన్ వంటి మహనీయులు కలలుగన్న అమెరికా ఇది కాదు. ఇతర దేశాలతో సామరస్యంగా ఉంటూ మానవాళి అభ్యున్నతికి తోడ్పడాలన్న వారి ఆశయాలకు ట్రంప్ విధానాలు పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. అంతర్జాతీయ చట్టాలను, మానవ హక్కులను కాలరాస్తూ ముందుకు వెళ్లడం వల్ల చివరికి అమెరికా తన మిత్రదేశాల విశ్వాసాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది.

మేల్కొనాల్సిన సమయం

ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం అమెరికా పౌరులే కాదు, ప్రపంచ దేశాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఈ దూకుడు వైఖరిని అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. శాంతి, ప్రజాస్వామ్యం కేవలం మాటల్లో కాకుండా ఆచరణలో కనిపించాలి. చరిత్ర నేర్పిన చేదు పాఠాలను గుర్తు చేసుకుని, మరో ప్రపంచ విపత్తు సంభవించకముందే అంతర్జాతీయ సమాజం మేల్కొనాలి. లేకపోతే, అగ్రరాజ్యపు అహంకారం ప్రపంచాన్ని చీకట్లోకి నెట్టే అవకాశం ఉంది.

## సిట్ విచారణకు వెళ్లే ముందు కేటీఆర్ భావోద్వేగం

హైదరాబాద్,ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు వెళ్లే ముందు మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. గత ఐదారు సంవత్సరాలుగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, వ్యక్తిత్వ హననానికి తెలిపారు. డ్రగ్స్ కేసు, హీరోయిన్లతో సంబంధాలు అంటూ అనేక అంశాల్లో ఇరికించాలని చూశారని పేర్కొన్నారు. నన్నే కాదు, నా కుటుంబాన్ని కూడా మానసిక క్షోభకు గురిచేశారని చెప్పారు.గత 20 ఏళ్లుగా నా రాష్ట్రం కోసం పని చేస్తున్నానని కేటీఆర్ తెలిపారు. అప్పటి సమైక్య రాష్ట్ర ప్రభుత్వాలు, రాజకీయ నేతలు చేసిన కుట్రలను అన్నింటినీ ఎదుర్కొని తెలంగాణ సాధించుకున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మాపై కుట్రలు చేయడం కొత్త కాదని అన్నారు. రాష్ట్రం సాధించిన తర్వాత ఈ ప్రాంతం కోసం ఏ బాధ్యత ఇచ్చినా శక్తి వంచన లేకుండా నిబద్ధతతో పని చేశామన్నారు. టైమ్ పాస్ రాజకీయాలు చేయలేదని తెలిపారు. ప్రత్యర్థులను, ప్రతిపక్ష నేతలను, వారి కుటుంబాలను ఏనాడు రాజకీయాల్లోకి లాగలేదు, అక్రమ కేసులు పెట్టి వేధించలేదని స్పష్టం చేశారు. కానీ గత ఐదారు సంవత్సరాలుగా నాపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ కేసులో హీరోయిన్లతో సంబంధాలు అంటూ నన్ను అనేక అంశాల్లో ఇరికించాలని చూశారన్నారు.నన్నే కాకుండా, నా కుటుంబాన్ని, నా పిల్లలను కూడా మానసిక క్షోభకు గురిచేశారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా నేను ఎవరికీ భయపడలేదని తెలిపారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ అంశంలోనూ ఎవరి కుట్రలకు భయపడేదే లేదని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో నన్ను విచారణకు పిలిచారు, నేను వెళ్తాను, నేను వారిని కొన్ని ప్రశ్నలు అడగదలచుకున్నానని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఒక డైలీ సీరియల్ మాదిరి లీకులు ఇస్తూ నా వ్యక్తిత్వ హననం చేస్తున్న వాటికి ఒక్క సాక్ష్యం అయినా ఉన్నదా? కేవలం మీడియా లీకులే తప్పించి ఒక్క అధికారిక సాక్ష్యం లేకుండా ఎందుకు దుష్ప్రచారం చేస్తున్నారు అని అడుగుతానని తెలిపారు. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ జరగడం లేదని ఒక్క పోలీసు అధికారి అయినా చెబుతారా అని అడుగుతానని



అన్నారు. రాష్ట్రంలో టెలిఫోన్ ట్యాపింగ్ జరగడం లేదని డీజీపీ శివధర్ రెడ్డి ముందుకు వస్తాడా? సజ్జనార్ ముందుకు వస్తాడా? ఇంటెలిజెన్స్ ఐజీ ముందుకు వస్తాడా? అని అడుగుతానని చెప్పారు.కేవలం బీఆర్ఎస్‌పార్టీ బయట పెట్టిన సింగరేణి బొగ్గు స్కామ్ నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయడం కోసమే ఈ టెలిఫోన్ ట్యాపింగ్ డ్రామాను రేవంత్ రెడ్డి నడిపిస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు.. ఆయన బామ్మర్ది కేంద్రంగా వేల కోట్ల రూపాయల బొగ్గు గనుల స్కామ్ జరిగిందని తెలిపారు. దీనిపై కేంద్రం ఇప్పటిదాకా స్పందించలేదన్నారు. ఎవరికీ భయపడకుండా తలవంచకుండా నికార్సైన తెలంగాణ బిడ్డలుగా కొట్లాడుతామని తెలిపారు. కేసీఆర్ సైనికులుగా కేసీఆర్?ను తిరిగి ముఖ్యమంత్రి చేసే దాకా కలిసికట్టుగా పని చేస్తామని స్పష్టం చేశారు. సంఘీభావం చెప్పడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై, రేవంత్ రెడ్డి అవినీతిపై 100 శాతం ప్రాణం పోయే దాకా పోరాడుతూనే ఉంటామన్నారు. అటెన్షన్ డైవర్షన్ గేమ్ లు ఆడినా.. అర్జునుడి కన్ను మాదిరి రేవంత్ రెడ్డి అవినీతిపై, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు పైనే మా పోరాటం ఉంటుందని స్పష్టం చేశారు.

## కేటీఆర్ పేరు చెప్పగానే రేవంత్ లాగులు తడుస్తున్నాయి..



హైదరాబాద్,హైదరాబాద్,ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంపై బీఆర?స్ నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్ వద్ద బెటాలియన్ల కొద్దీ పోలీసులను దింపారని తెలిపారు. అభద్రతాభావంతో పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. కేటీఆర్ పేరు చెప్పగానే సీఎం రేవంత్ రెడ్డి లాగులు తడుస్తున్నాయని ఎద్దేవా చేశారు.రెండేళ్లలో కమిషన్లు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏముందని రాకేశ్ రెడ్డి ప్రశ్నించారు. గురుకులాల్లో పిల్లలు చనిపోతుంటే పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగులు రోడ్డు పాలయ్యారని అన్నారు. వాటాల కోసం మంత్రులు కొట్టుకుంటున్నారని తెలిపారు. వీటన్నింటి నుంచి ప్రజలను మభ్య పెట్టేందుకే సిట్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో పథకాల పండుగ జరిగిందని.. రేవంత్ రెడ్డి హయాంలో అవినీతి పండుగ జరుగుతుందని విమర్శించారు. బీఆర?స్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ నాయకులను సినిమా చూపిస్తామని హెచ్చరించారు.

## ఆంధ్రప్రదేశ్ బాజపా ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వుల్లూరి గంగాధర్

విజయవాడ:ఈరోజు భాజపా రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ గారి చేతులమీదుగా రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర పత్రాధికారులను ప్రకటించిన రాష్ట్ర ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్‌జాబితాలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గా భాజపా సీనియర్ నేత మాజీ మీడియా కన్వీనర్ వుల్లూరి గంగాధర్ ను ప్రకటించారు.గంగాధర్ గతంలో 2013 నుండి పార్టీలో కీలకంగా వ్యవరిస్తూ మీడియా కన్వీనర్ గా, దక్షిణ మధ్యరైల్వే ప్రజా సౌకర్యల మెంబెర? గా పనిచేసారు అంతే గాక ఇతర దేశాలలో ఇబ్బంది పడుతున్న భారతీయులకు చాలా విషయాల్లో పరిస్కారం చూపుతూ చాలా చురుగ్గా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారు ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ గారు, రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్మ జీ గారు మరియూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు పనతల సురేష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన వారికి సదా పార్టీ సేవలో నిమగ్నం అవుతానని ఎస్సీ మోర్చా కు అత్యధిక సంఖ్యలో పార్టీ సభ్యులు గా



చేర్చి 2029 వరకూ రాష్ట్రంలో స్వాతః గా భాజపా అధికారం కొరకు పాటుపడతానని గంగాధర్ (నాని ) తెలిపారు

## తెలంగాణలో ఏప్రిల్ 1 నుంచి జనగణన..



హైదరాబాద్,దేశవ్యాప్త జనాభా గణన ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు తీసుకువచ్చింది. గతంలో ఎన్నడూ లేని విధంగా, ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్?లైన్ ద్వారా నమోదు చేసుకునే 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' విధానాన్ని ఈసారి అందుబాటులోకి తెచ్చింది. ఇందుకు సంబంధించి కేంద్రం తాజాగా గెజిట్ నోటిఫికేషన్?ను విడుదల చేసింది. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇంటింటి సర్వే ప్రారంభించడానికి 15 రోజుల ముందు వరకు ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని స్పష్టం చేసింది.తెలంగాణ రాష్ట్రంలో జనగణన షెడ్యూల్‌ను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, 2026 ఏప్రిల్ 1వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జనాభా గణన ప్రక్రియ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రభుత్వం పేర్కొంది. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేసేలా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తోంది.జనగణనలో భాగంగా ప్రభుత్వ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి గృహ గణన చేపడతారు. కుటుంబ సభ్యుల వివరాలు, నివాస గృహాల స్థితిగతులు వంటి కీలక సమాచారాన్ని సేకరిస్తారు. ఎవరైతే స్వయంగా వివరాలు నమోదు చేసుకోరో, వారి వివరాలను సిబ్బంది నేరుగా ఇంటికి వచ్చి నమోదు చేస్తారు. ఈ ప్రక్రియ పారదర్శకంగా మరియు పకడ్బందీగా జరిగేలా జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయనున్నారు.డిజిటల్ విప్లవంలో భాగంగా ఈసారి జనగణనలో ఆధునిక సాంకేతికతను జోడించడం విశేషం. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా ప్రజలకు సమయం ఆదా అవ్వడమే కాకుండా, సమాచార సేకరణలో తప్పులు దొర్లే అవకాశం తక్కువగా ఉంటుంది. 2026లో జరగబోయే ఈ భారీ కసరత్తు ద్వారా రాష్ట్ర జనాభా లెక్కలు, సామాజిక-ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన గణాంకాలు వెలువడనున్నాయి. ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ప్రభుత్వం కోరుతోంది.

## సంపాదకీయం

శనివారం 24-01-2026

# వరుస ఎన్నికలతో ఖజానాపై భారం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగే. అలాగే ఓటర్లకు కూడా పండగలాగే సాగుతోంది. ఓట్ల పండగ ఎప్పుడు జరుగుతుందన్న భావనలో ఓటర్లు ఉన్నారు. ఇంటికి కనీసం ఓ పదివేలయినా దక్కుతాయని భావిస్తున్నారు. నిజానికి తెలంగాణలో పంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఇటీవల పంచాయితీ ఎన్నికలను పూర్తి చేశారు. అయితే ఈ ఎన్నికలన్నీ ఒకేదఫా నిర్వహించి ఉంటే ఖజానాపై భారం తప్పేది. ప్రజలకు భారం తప్పేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి విడతలుగా ఎన్నికలు జరగడం ఇష్టం. జమిలిగా ఎన్నికలు జరిపితే తాము అనుకున్నట్లుగా ఫలితాలు రాకుంటే అభాసుపాలవు తారు. అందుకే తొలుత పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం అవుతోంది. బహుశా ఈ ఫిబ్రవరిలో పంచాయితీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఆ తరవాత మార్చిలో జడ్పీ ఎన్నికలు జరగవచ్చు. ఇలా విడతలుగా ఎన్నికలు జరిగినా.. ఖజానా గుల్లయినా రాజకీయ పార్టీలకు వచ్చే నష్టం లేదు. ఆ నష్టమేదో ప్రజలు పన్నుల రూపంలో భరిస్తారు. ఇకపోతే ఇప్పటికే రిజర్వేషన్లు ఖరారు కావడంతో రానున్న వారం రోజుల్లో కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. వార్డులు, డివిజన్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు ఖరారు చేయడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా కసరత్తు చేస్తోంది. ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకునేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తోంది. ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్యాండిడేట్లను గెలిపించుకునే బాధ్యతను మంత్రికి అప్పగించింది. ఒక్కో మంత్రిని ఇన్‌ఛార్జులుగా నియమించుకుంది. పార్లమెంట్ నియోజకవర్గానికో ఇన్‌ఛార్జీను నియమించింది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు పార్టీ సింబల్ మీద జరగనుండడంతో అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి పోలింగ్ పూర్తయ్యేంత వరకు జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎన్నికల సమయంలో ఏ చిన్న పొరపాటు జరిగినా గెలుపోటములపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. దీంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు వ్యూహరచనలో ఉన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఒక కీలకమైన అడుగు పడింది. రాష్ట్ర మున్సిపల్ రిజర్వేషన్ల జాబితా ఖరారు కావడంతో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ వివరాలను తన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఈ జాబితాలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు , వార్డుల వారీగా కేటాయించిన రిజర్వేషన్లను స్పష్టంగా పొందుపరిచారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 116 మున్సిపాలిటీ లు, 7 మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న 2,996 వార్డులు , డివిజన్లకు ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర మంత్రివర్గం ఫిబ్రవరి నెలలో ఈ ఎన్నికల నిర్వహణకు ఆమోదాన్ని తెలిపింది. ప్రస్తుతం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా విజయవంతంగా పూర్తి కావడంతో, ఎన్నికల నిర్వహణకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏ క్షణంలోనైనా అధికారికంగా మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. అభ్యర్థులు , రాజకీయ పార్టీలు ఈ రిజర్వేషన్ల ఆధారంగా తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు. ఇకపోతే ఇప్పటికే మున్సిపల్ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు కావడంతో పట్టణాల్లో ఎన్నికల వేడి ప్రారంభమైంది. ఇప్పటివరకు ఏ వార్డు ఎవరికి రిజర్వ్ అవుతుందోనని టెన్షన్‌తో ఉన్న ఆశావహులు రిజర్వేషన్లు ఖరారు కావడంతో టికెట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇక ప్రధాన పార్టీలు గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టాయి. వార్డుల వారీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్న అభ్యర్థులు, వారి గెలుపోటములపై ప్రభావం చూపే అంశాలను బేరీజు వేసుకుంటున్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎన్నికలపై ఫోకస్ పెట్టారు. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులను సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయ పార్టీ లీడర్లు అభ్యర్థుల ఎంపికలో బిజీగా ఉన్నారు. యువ ఓటర్లకు గాలం వేసేందుకు వార్డుల్లో ఆశావహులు తమవంతు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఫిబ్రవరిలో పట్టణపోరు ప్రారంభం కానుంది. అందుకు అన్ని పార్టీలు కసరత్తు ప్రారంభించి ఉన్నాయి. గెలుపుపై ధీమాగానూ ఉన్నాయి. అయితే ప్రతి ఎన్నికల్లోనూ పార్టీలు గెలుస్తున్నాయి. ప్రజలు ఓడుతున్నారు. దీనిని వారు గుర్తించడం లేదు. డబ్బులు తీసుకుని ఓట్లు వేయడం పెరిగింది. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల్లో ఇది బయటపడింది. డబ్బులు తీసుకుని ఓట్లు వేయలేదని కొందరు అభ్యర్థులు తమ డబ్బులను వాపస్ ఇవ్వాలని నిలదీసారు. ఇలాంటి సంస్కృతి పోతే తప్ప నిజాయితీగా ఎన్నికలు సాగవు.

# బస్సు యాత్రపై జగన్ కొత్త రాజకీయ వ్యూహం..



గుంటూరు, వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయ వ్యూహంలో కీలక మార్పులు చేయబోతున్నారనే చర్చ ఇప్పుడు జోరుగా సాగుతోంది. 2029 ఎన్నికలే లక్ష్యంగా మళ్లీ ప్రజల్లోకి వెళ్తానని, మరోసారి పాదయాత్ర చేపడతానని గత ఏడాది జులైలో జగన్ స్వయంగా ప్రకటించారు. అయితే తాజాగా ఆ నిర్ణయాన్ని ఆయన పునరాలోచన చేసినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గతంలో 2019 ఎన్నికలకు ముందు నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్ర ద్వారా జగన్‌కు భారీ విజయమే దక్కింది. కానీ ఈసారి అదే ఫార్ములాను కొనసాగించాలా? లేదా కొత్త మార్గం ఎంచుకోవాలా? అన్న అంశంపై ఆయన ఆలోచిస్తున్నట్లు టాక్ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో ఇప్పుడే పాదయాత్ర ప్రారంభించడం వ్యూహపరంగా సరైనదా? అన్న ప్రశ్న వైసీపీలో చర్చకు వచ్చింది. ఒకవైపు పాదయాత్ర చేస్తే ప్రజల్లో నిరంతరం ఉండొచ్చు. మరోవైపు అంత సుదీర్ఘ కాలం అదే విధానంలో కొనసాగడం కష్టమేనని నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో జగన్ తన ప్రణాళికను మార్చుకున్నారని సమాచారం. పాదయాత్రకు బదులుగా బస్సు యాత్ర చేపట్టి తక్కువ సమయంలోనే రాష్ట్రం అంతా పర్యటించాలని ఆయన భావిస్తున్నట్లు చెబుతున్నారు.వైసీపీ వర్గాల ప్రకారం, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తమ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలను పూర్తిగా కొనసాగించడం లేదని ప్రజల్లో అసంతృప్తి ఉందని పార్టీ అంచనా వేస్తోంది. ఇలాంటి సమయంలో ప్రజల మధ్యకు వెళ్లడం వల్ల పార్టీకి మళ్లీ ఊపు వస్తుందని భావిస్తున్నారు. అయితే పాదయాత్ర లాంటి దీర్ఘకాలిక కార్యక్రమం కంటే, బస్సు యాత్ర ద్వారా ప్రతి జిల్లా, ప్రతి మారుమూల ప్రాంతాన్ని త్వరగా కవర్ చేయొచ్చన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు.ఈ ఏడాది మొత్తాన్ని బస్సు యాత్రకే కేటాయించి, గ్రామ స్థాయి వరకు వెళ్లాలని జగన్ భావిస్తున్నారని సమాచారం. ఇందుకోసం రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పార్టీ నేతలకు సూచనలు ఇచ్చినట్లు కథనాలు వస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది ఆరంభంలోనే జిల్లాల పర్యటనలు ఉంటాయని వైసీపీ ప్రకటించింది. కానీ అధినేత పాదయాత్ర చేస్తానన్న ప్రకటనతో కార్యకర్తలు అదే ప్రధాన కార్యక్రమంగా భావించారు. ఇప్పుడు బస్సు యాత్ర ప్రతిపాదన తెరపైకి రావడంతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ పెద్దగా ప్రజల్లోకి రాలేదన్న విమర్శలు ఉన్నాయి. ఆయన బెంగళూరు లో ఎక్కువ సమయం గడపడం, తాడేపల్లిలో ఉన్నప్పుడు ఎక్కువగా పత్రికా సమావేశాలకే పరిమితమవడం వల్ల పార్టీకి ఆశించిన లాభం దక్కలేదన్న అభిప్రాయం కూడా కార్యకర్తల్లో వినిపిస్తోంది. అయితే ప్రభుత్వం ఏర్పడి కేవలం 19 నెలలే కావడంతో కొంత సమయం ఇవ్వాలన్న ఉద్దేశంతోనే జగన్ ఇప్పటివరకు వేచి చూశారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వైఎస్ జగన్ రాజకీయ ప్రస్థానంలో పాదయాత్రకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. 2014 ఓటమి తర్వాత ఆయన చేపట్టిన 'ప్రజా సంకల్ప యాత్ర' 2019లో ఆయనను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టింది. దాదాపు 3,648 కిలోమీటర్ల మేర సాగిన ఆ యాత్ర అప్పట్లో జనంతో జగన్‌ను మమేకం చేసింది. 2024 ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత, పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి, ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందడానికి మళ్లీ అదే మార్గాన్ని ఎంచుకోవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఎన్నికల ఫలితాల తర్వాత తాను నిత్యం ప్రజల్లోనే ఉంటానని, ప్రతి నెలా జిల్లాల్లో పర్యటిస్తానని జగన్ ప్రకటించినప్పటికీ, గత ఏడాది కాలంగా ఆయన ఎక్కువగా తాడేపల్లి నివాసానికే పరిమితమయ్యారు. వారం వారం బెంగళూరు వెళ్లి వస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమైన సందర్భాలు తక్కువ. దీంతో ప్రత్యర్థుల నుంచి విమర్శలు రావడమే కాకుండా, పార్టీ కార్యకర్తలు కూడా కొంత డీలా పడ్డారు. ఇప్పుడు జగన్ స్వయంగా పాదయాత్ర ప్రకటన చేయడంతో, గ్రామస్థాయి నేతల్లో మళ్లీ కదలిక వస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.వచ్చే ఏడాది పాదయాత్ర ప్రారంభించబోతున్న జగన్ ముందు కొన్ని కీలక సవాళ్లు ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి హామీల అమలులో వైఫల్యాలను ఎండగట్టాల్సి ఉంటుంది. ఓటమితో నిరుత్సాహపడి ఇతర పార్టీల వైపు చూస్తున్న నేతలను ఆపి, ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బలోపేతం చేయాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుకుంటామనే నమ్మకాన్ని ప్రజల్లో కలిగించడం ముఖ్యం.మొత్తానికి, జగన్ నిర్ణయం వైసీపీలో ఒక కొత్త ఆశను చిగురింపజేసింది. రాజశేఖర్ రెడ్డి నుంచి జగన్ వరకు పాదయాత్ర వారి రాజకీయ విజయాలకు వెన్నెముకగా నిలిచింది. మరి 2027లో ప్రారంభం కాబోయే ఈ రెండో విడత మహా పాదయాత్ర జగన్‌కు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాలి.ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని, స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇక ఆలస్యం చేయకుండా జిల్లాల పర్యటనకు సిద్ధం కావాలని జగన్ నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ బస్సు యాత్ర నిజమైతే, వైసీపీ రాజకీయాల్లో ఇది మరో కీలక మలుపుగా మారే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# చంద్రబాబు 'మార్కాపురం' మాస్టర్ ప్లాన్.. జిల్లా ఏర్పాటు వెనుక ఉన్న అసలు లెక్కలివే!

అమరావతి,కొత్త జిల్లా ఏర్పాటుతో మార్కాపురం జిల్లాలో అధికార టీడీపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అసలు మార్కాపురం జిల్లా ఏర్పాటు వెనుక ఉన్న తెలుగుదేశం పార్టీ లెక్కలేంటి కచ్చితంగా మార్కాపురం కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేయాల్సిందే అని టీడీపీ బలంగా ఫిక్స్ అవ?టానికి ఉన్న ప్రధాన కారణం ఏంటి?.. ఆ ప్రాంత ప్రజల సెంటిమెంటా?.. లేకపోతే అక్కడ వైసీపీని నామరూపాలు లేకుండా చేసి తమ పార్టీని బలోపేతం చేసుకోవడానికా? అసలు వెనుకబడ్డ జిల్లా ఏర్పాటు క్రెడిట్ టీడీపీకి ఎంత వరకు ప్ల?స్ అవుతుంది ?

మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాలు ఏర్పాటు

కూట?మి ప్ర?భుత్వం కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా పశ్చిమ ప్ర?కాశం జిల్లాలో ఉన్న నాలుగు నియోజ?క?వ?ర్గాల?తో క?లిపి మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు చేసింది.. మార్కాపురం జిల్లా ఏర్పాటుతో ఆయా నియోజక వర్గాల్లో టీడీపీ బలం పెరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోందా. ఎంతో కాలంగా ఈ ప్రాంత ప్రజల సెంటిమెంట్?తో ముడిప?డి ఉన్న? కొత్త జిల్లా ఏర్పాటు వెనుక అంత?ర్లీనంగా టీడీపీకి పెద్ద ప్లానింగే ఉంద?ని రాజ?కీయ ప?రిశీలకులు భావిస్తున్నారట.. ఒకప్పుడు క?ర్నూలు జిల్లాలో అంతర్భాగంగా ఉన్న మార్కాపురం 1970లో జరిగిన జిల్లాల పునర్విభజనలో ప్రకాశం జిల్లాలో కలిసింది..వైవిధ్యభరిత మార్కాపురం జిల్లాకు గ్రీన్ సిగ్నల్రాయలసీమ నుంచి వేరుపడిన మార్కాపురం ప్రాంతం జిల్లా కేంద్రం ఒంగోలుకు సుదూరంగా ఉండటం వల్ల అభివృద్ధిలో వెనుకబడిందనే అసంతృప్తి ఈ ప్రాంత ప్రజల నుంచి నిత్యం వ్యక్తం అవుతూనే ఉంది. దీంతో గ?త ఐదు ద?శాబ్దాలుగా ప్రత్యేక జిల్లా కోసం పశ్చిమ ప్రకాశం జిల్లాలోని మార్కాపురం ప్రాంత వాసులు ఉద్యమిస్తూనే ఉన్నారు.. ఎట్టకేలకు వారి డిమాండ్ ను టిడిపి ప్రభుత్వం నెరవేర్చింది. ఈ జిల్లా పరిధిలో మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గంతో పాటు గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలు ఉన్నాయి. అది సీఎం చంద్రబాబు ఎన్నికల హామీ కూడా కావడంతో మార్కాపురం జిల్లా ఏర్పాటుకు గ్రీన్ సిగ్న?ల్.


పశ్చిమ ప్రాంత ప్రత్యేక జిల్లా డిమాండ్ ఉద్భవం

వైసీపీ ప్రభుత్వ సమయంలో కూడా మార్కాపురం ప్రత్యేక జిల్లా కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగినా అప్పటి ప్రభుత్వం పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లా చేయాలనే ప్రతిపాదనకే కట్టుబడి ఉండటంతో మార్కాపురం జిల్లా ఏర్పాటు సాధ్యం కాలేదు. అప్పట్లో వైసీపీప్రజా ప్రతినిధులు కూడా అధిష్టానాన్ని కాదని ఏమీ మాట్లాడలేని పరిస్థితి. కనీసం వారు ధైర్యం చేసి ప్రజల పోరాటానికి మద్దతు కూడా తెలపలేకపోయారు. మార్కాపురం ప్రాంతానికి.. జిల్లా కేంద్రం ఒంగోలు సుదూరంగా ఉండటం సమస్యగా మారి పశ్చిమ ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లా చేయాలనే డిమాండ్? ఉద్భవించింది..

కంచుకోటలుగా మారిన మార్కాపురం చుట్టుప్రక్కల నియోజకవర్గాలుమార్కాపురం ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు వెళ్లాలంటే అధికారులకు, ప్రజాప్రతినిధులకు రోజంతా సరిపోతుంది.. దీంతో మార్కాపురం జిల్లా ఏర్పాటుకు మార్కాపురం జిల్లా ఏర్పాటు సాధన సమితి పేరుతో పార్టీలకతీతంగా ప్రజలు ఐక్యకార్యాచరణతో ఆందోళన చేపట్టారు. కొన్నినెలల పాటు ఉద్యమం సాగినా మార్కాపురం జిల్లా ఏర్పాటు కాలేదు. మరోవైపు గత కొంతకాలంగా ప?శ్చిమ ప్రాంతంపై వైసీపీ ఆధిపత్యం కొనసాగుతూ వ?స్తుంది. గ?తంలో కాంగ్రెస్.. ఆ త?ర్వాత వైసీపీకి మార్కాపురం, ఎర్రగొండపాలెం, గిద్దలూరు, క?నిగిరి నియోజకవర్గాలు కంచుకోటలుగా మారిపోయాయి.

చంద్రబాబు హామీలు స్థానిక వాసుల మద్దతు

ఈ నేపథ్యంలో గత ఎన్నికల సమయంలో ఈ ప్రాంతంలో ప్రచారానికి వచ్చిన చంద్రబాబు స్థానిక ప్రజల అభీష్టం మేరకు వ్యూహాత్మకంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు హామీని ఇవ్వటంతో పాటు వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కేవలం ఎర్రగొండపాలెం మిన?హా మిగతా నియోజకవర్గాల్లో టీడీపీ గ్రాండ్ విక్టరీ సాధించింది. ఎన్నికల హామీ మేరకు సీఎం చంద్రబాబు ఈ ప్రాంత వాసుల మనోభీష్టానికి అనుగుణంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటుతోపాటు పాలన మొదలైంది.. ప్రస్తుతం టీడీపీ గెలుచుకున్న మార్కాపురం,



గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలు గతంలో కాంగ్రెస్‌కు.. ఆ తర్వాత వైసీపీకి కంచుకోట?ల్లా ఉండేవి.

ప్రత్యేక జిల్లా హామీతో టీడీపీకి ప్రజల పట్టం

అయితే ప్రజలు తమ అవిష్టాన్ని గౌరవిస్తూ చంద్రబాబు ప్రత్యేక జిల్లా హామీ ఇవ్వడంతో అక్కడి ప్రజలు టీడీపీకి పట్టం కట్టారు. దీంతో ప్రజలు ఇచ్చిన ఆ అధికారాన్ని నిలబెట్టుకోవడానికొ ఆ నియోజకవర్గాలలో తిరుగులేని పట్టును సాధించేందుకు టీడీపీ వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నట్లు కనిపిస్తోందొ వెనుకబడిన జిల్లాని అభివృద్ధి పథంలో నిలిపి పార్టీకి కంచుకోటంలా మార్చడంపై అధిష్ఠానం దృష్టి పెట్టిందటొ అందులో భాగంగా అక్కడి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టును కూడా తమ హయాంలోనే పూర్తి చేయడానికి వేగంగా పావులు కదుపుతుందటొ.

రెడ్డి సామాజిక వర్గ ఓటు బ్యాంక్ టీడీపీకి బాట

మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల్లో వైసీపీసాంప్రదాయబద్ధంగా వ?చ్చే రెడ్డి సామాజిక వర్గ ఓటు బ్యాంకుతో విజయాలు సాధించింది. గ?త ఎన్నిక?ల్లో టీడీపీ మార్కాపురంలో కందుల నారాయణరెడ్డి, గిద్దలూరులో ముత్తుముల అశోక్ రెడ్డి, క?నిగిరిలో ముక్కు ఉగ్రనరసింహారెడ్డిల?కు సీట్లు ఇచ్చి ఆ సామాజిక వ?ర్గ ఓట్ల?ను త?మ?కు అనుకూలంగా మార్చుకుని జెండా పాత?గలిగింది.. మార్కాపురం నియోజ?క?వ?ర్గంలో 2004 త?ర్వాత మొద?టి సారి టీడీపీ అక్కడ గెలిచింది.. గిద్దలూరు నియోజ?క?వ?ర్గంలో కూడా 2001 ఉప ఎన్నిక?ల్లోనే చివ?రిసారి టీడీపీ గెలిచింది.. క?నిగిరి నియోజ?క?వ?ర్గంలో కూడా 2014 త?ర్వాత మరోసారి 2024 లో గెలిచింది..

మార్కాపురం ప్రత్యేక జిల్లా.. టీడీపీకు పాజిటివ్ సైన్

ఓవైపు మార్కాపురం ప్రత్యేక జిల్లా హామీతో పాటు రెడ్డి సామాజిక వర్గ అభ్యర్థులతో వర్కవుట్ చేసిన టీడీపీ వచ్చే సారి కూడా అదే తరహా ప్లాన్ ను ఇంప్లిమెంట్ చేసే అవకాశం ఉందటొ.మ?ర్కాపురం జిల్లా ఏర్పాటు,, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల్లో పాజిటివ్ సైన్ తీసుకురావాలనే ఆలోచనలో ఉన్న?ట్లు భావిస్తున్నారు పరిశీలకులు.. మర్కాపురం జిల్లా ఏర్పాటు అంశంతో పాటు వెలుగొండ అంశాన్ని వీలైనంత వరకూ ప్రజల్లోకి తీసుకువెళ్లటం ద్వారా పార్టీకి కూడా మంచి మైలేజ్ తీసుకువచ్చి, రానున్న ఎన్నికల్లో కూడా పాజిటివ్ ఓటు బ్యాంక్ పొందాలనే ఆలోచన చేస్తోందంటొదీంతో అటు మార్కాపురం జిల్లా లోని నాలుగు నియోజకవర్గాలతో పాటు ఒంగోలు పార్ల?మెంటు స్థానంలో కూడా మరింత బలం పెరుగుతుందని టీడీపీ అంచ?నా వేసుకుంటోందంట..

మార్కాపురం జిల్లా-వైసీపీ వ్యూహాల పరీక్ష

మార్కాపురం జిల్లా ఏర్పాటుతో అటు ఇచ్చిన హామీని నిల?బెట్టుకున్న?ట్లు అవటంతో పాటు, ఇటు జిల్లాను ఇచ్చిన సింప?తీతో రాజ?కీయంగా కూడా తమకు ఉప?యోగం ఉంటుందని టీడీపీ శ్రేణులు లెక్కలు వేసుకుంటున్నాయంట. నిన్న మొన్నటి వరకు ఎక్కువగా నియోజకవర్గాలలో కనపడని టీడీపీ నేతలు కూడా నియోజకవర్గాలకు పూర్తి టైం కేటాయిస్తూ .. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందడానికి ప్రజలతో మమేకమవుతున్నారటొ. నూతన జిల్లా ఏర్పాటు తో పాటు , జిల్లా అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించే పశ్చిమ ప్రాంత వరప్రదాయని వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేయటంపై కూడా పార్టీ అధిష్టానం

# వెడ్డింగ్ హబ్ గా తిరుపతి



తిరుపతి,కలియుగ ప్రత్యక్ష దైవంగా భక్తులు భావించే వేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమల లో వివాహం చేసుకోవడం అత్యంత పవిత్రమని చాలామంది విశ్వసిస్తారు. ఆ పవిత్ర వాతావరణంలో కొత్త జీవితం ప్రారంభిస్తే దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆరోగ్యంగా సాగుతుందని భక్తుల నమ్మకం. ప్రపంచ వ్యాప్తంగా పేరుగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం కావడంతో, అక్కడి ఆధ్యాత్మిక వాతావరణం వివాహ జీవితానికి శుభకారకమని భావిస్తారు. ఏడుకొండల వాడి సన్నిధిలో జరిగే పెళ్లిని ఎంతో పవిత్రంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు గౌరవిస్తారు.ఈ నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తిరుమల?తిరుపతి ప్రాంతాన్ని వివాహాల కోసం ప్రత్యేక గమ్యస్థానంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఇటీవల సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగ్రామం నారావారిపల్లె కు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతిని వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తీర్చిదిద్దే దిశగా అధికారులకు సూచనలు చేసినట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు, పర్యాటక శాఖ కలిసి ప్రత్యేక ప్యాకేజీపై కసరత్తు చేస్తున్నారని సమాచారం. ప్రస్తుతం తిరుమలలో ఏటా సుమారు పదిహేను వేల నుంచి ఇరవై వేల వరకు వివాహాలు జరుగుతున్నాయి. శుభ ముహూర్తాలు ఉన్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. తిరుపతి , తిరుచానూరు ప్రాంతాల్లో జరిగే పెళ్లిళ్లు వీటికి అదనమే.ఇప్పటికే టీటీడీ వివాహాలు చేసుకునే జంటలకు కొన్ని సౌకర్యాలు అందిస్తోంది. 'కళ్యాణ వేదిక' లో వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక దర్శన అవకాశం, ఆశీర్వచన కార్యక్రమం, ప్రసాదాల పంపిణీ వంటి సదుపాయాలు ఉన్నాయి. అయితే ఈ వేదికలో ఆర్భాటాలకు అవకాశం తక్కువగా ఉండటంతో, కొందరు భక్తులు కొండపై ఉన్న ప్రైవేటు మఠాలు, సత్రాలు లేదా దిగువ ప్రాంతాల్లోని కల్యాణ మండపాలను ఎంచుకుంటున్నారు. తొండవాడ , శ్రీనివాసమంగాపురం వంటి ప్రాంతాలు కూడా పెళ్లిళ్లకు ప్రాధాన్యం పొందుతున్నాయి.అయితే ఈ విధంగా ఇతర చోట్ల వివాహాలు చేసుకునే వారికి ఇప్పటివరకు ప్రత్యేక దర్శన సౌకర్యాలు లేకపోవడం వల్ల భక్తుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అంశం ప్రభుత్వ దృష్టికి రావడంతో, ఇకపై కళ్యాణ వేదిక వెలుపల పెళ్లి చేసుకున్నా కూడా శ్రీవారి దర్శనం, ఆశీర్వచనం, ప్రసాదాలు అందించే విధంగా కొత్త విధానం తీసుకురావాలని యోచిస్తోంది.వివాహ వేదిక అలంకరణ, భోజన ఏర్పాట్లు, రవాణా, వసతి వంటి సేవలను ప్రైవేటు సర్వీసు ప్రొవైడర్లకు అప్పగించి, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్యాకేజీగా అందించాలని ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. దీని వల్ల పెళ్లి చేసుకునే వారికి సౌలభ్యం కలగడంతో పాటు, స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలుపితే, తిరుమల?తిరుపతి ప్రాంతం ఆధ్యాత్మికతతో పాటు వివాహాల కోసం కూడా దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# సార్..ఈ సారైనా అవకాశం ఇవ్వండి

కాకినాడ, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఒక అంతర్గత భేటీ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుఇటీవల ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయానికి వచ్చిన సమయంలో, పలువురు సీనియర్ నేతలు ఆయనను వ్యక్తిగతంగా కలిశారు. ఈ సమావేశాలు బయటకు సాధారణంగానే కనిపించినా, లోపల మాత్రం తీవ్రమైన ఆవేదన వ్యక్తమైందని సమాచారం."సర్? ఉద్యోగం వదిలేసి పార్టీ కోసం వచ్చాను. 25 ఏళ్లుగా సేవ చేస్తున్నా. నన్ను ఒక్కసారి గమనించండి" అంటూ ఒక నేత భావోద్వేగానికి లోనయ్యారు. మరో నేత "గత ఎన్నికల్లో కూటమి పొత్తులో భాగంగా టికెట్ త్యాగం చేశాను. ఇప్పుడు కూడా పట్టించుకోకపోతే నియోజకవర్గంలో తలెత్తుకోలేను" అని విన్నవించారు. ఇలా ఒక్కొక్కరు తమ సమస్యలను, త్యాగాలను చంద్రబాబు ముందు ఉంచారు. బయటికి చెప్పకపోయినా, లోపల వారి ఆకాంక్ష ఒక్కటే అని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.ఆ ఆకాంక్ష..త్వరలో ఖాళీ కాబోతున్న రాజ్యసభ సీట్లు. మొత్తం నాలుగు సీట్లు ఖాళీ అవుతున్న నేపథ్యంలో, అందులో కనీసం రెండు సీట్లు టీడీపీకి దక్కే అవకాశం ఉందని అంచనా. ఈ రెండు సీట్ల కోసం పార్టీలో పోటీ తీవ్రంగా ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన పలువురు కీలక నేతలు ఈ రేసులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది.ఇదే సమయంలో ఒక ఎస్సీ నాయకుడు కూడా ఆశలు పెట్టుకున్నట్లు సమాచారం. గతంలో పోలీస్ ఉద్యోగాన్ని వదిలేసి టీడీపీలో చేరిన ఈ నేత, పార్టీ కోసం నిరంతరం పనిచేశారని ఆయన అనుచరులు చెబుతున్నారు. గత రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అనుభవం ఉన్నప్పటికీ, ఈసారి అయినా తనకు న్యాయం చేయాలనే ఆకాంక్షతో చంద్రబాబును కలిసినట్లు తెలుస్తోంది.మరోవైపు, ఒక మాజీ మంత్రి తన డిమాండ్‌ను బలంగా వినిపించినప్పటికీ, బహిరంగంగా మాత్రం ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని పార్టీలో చర్చ నడుస్తోంది. ఎవరు నేరుగా "నాకు రాజ్యసభ సీటు కావాలి" అని చెప్పకపోయినా, తమ సేవలు, త్యాగాలు, సామాజిక సమీకరణలు అన్నీ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని సమాచారం.ఈ భేటీలు జరిగిన రెండు రోజుల తర్వాతే ఈ వ్యవహారం బయటకు రావడం విశేషం. అప్పటివరకు ఎవరి భేటీ వారిదే అన్నట్టు నిశ్శబ్దంగా సాగింది. అయితే ఇప్పుడు ఈ రాజ్యసభ సీట్ల అంశం టీడీపీలో కొత్త చర్చకు తెరలేపింది. చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు, సామాజిక సమతుల్యతకు ఎంత ప్రాధాన్యం ఇస్తారు, పార్టీకి విధేయత చూపిన వారిని ఎలా ఆదరిస్తారు అన్నది ఆసక్తికరంగా మారింది. రానున్న రోజుల్లో ఈ అంశం పార్టీ అంతర్గత రాజకీయాలను మరింత వేడెక్కించే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

## మద్యం మత్తులో గొడవ.. గొడ్డలితో దాడి గౌడవెల్లిలో వ్యక్తి హత్య

మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి సర్కిల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో బుధవారం రాత్రి గోమారం లక్ష్మారెడ్డి (42) అనే పెయింటర్ హత్యకు గురయ్యాడు. తలపై తీవ్ర గాయాలతో మృతదేహాన్ని గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తులో, లక్ష్మారెడ్డి తన ఇంట్లో అద్దెకుంటున్న గొర్రెల కాపరి మలిగ లింగంతో కలిసి మద్యం సేవించినట్లు, ఆ తర్వాత గొడవ జరిగి హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

# మున్సిపల్ ఎన్నికల బరిలో కవిత



హైదరాబాద్,బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత.. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు ముమ్మరం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారని ప్రచారం జరిగింది. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో.. తెలంగాణ జాగృతి నేతలు బరిలోకి దిగే అవకాశం ఉందని.. ఈ మేరకు కవిత కసరత్తు చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి.బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కల్వకుంట్ల కవిత.. కొత్త పార్టీ ఏర్పాటు దిశగా కసరత్తు ముమ్మరం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అందులో భాగంగా రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌తో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ప్రచారం జరిగింది. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మరో వార్త రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా.. కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి బరిలోకి దిగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే మేయర్లు, చైర్‌పర్సన్ల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. మొత్తం పదవుల్లో 50 శాతాన్ని మహిళలకు కేటాయించినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి నేతలు బరిలో దిగుతారని వార్తలు వస్తున్నాయి. ఆశావహులతో హైదరాబాద్‌లోని తన నివాసంలో కవిత భేటీ అయినట్లు సమాచారం. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు.. ఇతర అంశాలపై కవిత చర్చించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిజామాబాద్‌లో 20- 30 స్థానాల్లో జాగృతి అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కాగా, తెలంగాణ జాగృతి అభ్యర్థులు సింహం గుర్తుపై బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీపై కవిత గానీ, తెలంగాణ జాగృతి ప్రతినిధులు గానీ అధికారికంగా ప్రకటించలేదు. వారు అధికారికంగా వెల్లడిస్తేనే ఈ వార్తలపై ఒక క్లారిటీ వస్తుంది. అయితే ఎన్నికలకు ముందే ప్రజల్లో గుర్తింపు పొందాలన్న వ్యూహంతోనే కవిత ఇలాంటి నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో తాము పోటీ చేస్తామని జనసేన పార్టీ ప్రకటించింది. ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని తెలిపింది. సాధ్యమైనన్ని స్థానాల్లో పోటీ చేస్తామని తెలిపింది. ఇప్పుడు జాగృతి కూడా ఇదే విధంగా అడుగులు వేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఈసారి జరగనున్న తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై ఆసక్తి నెలకొంది. అయితే జనసేన, జాగృతి వల్ల ఎవరి ఓటు బ్యాంకుకు గండిపడుతుంది.. ఏ పార్టీపై ప్రభావం చూపిస్తుందని ప్రజల్లో చర్చ మొదలైంది.కాగా, తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల మార్గదర్శకాలను విడుదల చేసింది. అభ్యర్థుల అర్హతలు, నామినేషన్ పత్రాలు, డిపాజిట్ వివరాలు, వ్యయ పరిమితులపై క్లారిటీ ఇచ్చింది. కార్పొరేషన్‌లో పోటీ చేసే అభ్యర్థులకు రూ. 10 లక్షలు, మున్సిపాలిటీలకు రూ. 5 లక్షల వ్యయ పరిమితి విధించింది. అంతేకాకుండా ప్రత్యేక బ్యాంకు ఖాతా తప్పనిసరి చేసింది.

# కార్యకర్తలు సరే... లీడర్లు ఏరీ



కడప,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్ని లక్ష్యంగా చేసుకుని తన వ్యూహాలను పునర్వ్యవస్థీకరించుకునే ప్రయత్నంలో ఉంది. ప్రధానంగా ప్రజల మధ్యకు వెళ్లడం, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయడం, వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడం అన్నదే పార్టీ ముందున్న ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. అయితే ఈ లక్ష్యాలు కార్యరూపం దాల్చడంలో మాత్రం స్పష్టత కొరవడినట్టు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించినప్పటికీ, ఆ ఉద్యమాలు పరిమిత స్థాయిలోనే కొనసాగుతున్నాయి. ఎక్కువగా కార్యకర్తలు, స్థానిక నాయకులకే ఈ బాధ్యతలు అప్పగించడంతో ప్రజల్లోకి బలమైన సంకేతం వెళ్లడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దాదాపు గత ఇరవై నెలలుగా పార్టీ చేపట్టిన పలు కార్యక్రమాల్లో పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యక్షంగా పాల్గొనకపోవడం గమనార్హం. అంతేకాదు, ఆయనకు సన్నిహితుడిగా భావించే సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ఈ కార్యక్రమాల్లో ఎక్కడా కనిపించలేదు.ఈ పరిస్థితుల్లో పార్టీ పోరాటాలు కేవలం కార్యకర్తల స్థాయికే పరిమితమయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల మధ్యకు వస్తానని జగన్మోహన్ రెడ్డి గతంలో రెండు సార్లు తేదీలు ఇచ్చారన్న ప్రచారం జరిగింది. గత ఏడాది జూలై నెలలో ప్రజల్ని కలుస్తానని చెప్పినా, అది కేవలం కొద్ది సమయం పర్యటనకే పరిమితమైంది. ఆ తర్వాత ఈ ఏడాది జనవరి నుంచి విస్తృతంగా ప్రజల్లోకి వస్తానన్న మాట కూడా వాయిదా పడింది. తాజాగా పార్టీ వర్గాల్లో పాదయాత్రే తుది నిర్ణయం అన్న చర్చ నడుస్తోంది.అయితే ఈ పాదయాత్ర ఎప్పుడు అనే దానిపై స్పష్టత లేదు. పార్టీ నాయకుల మాటల్లో చెప్పాలంటే 2027 లేదా 2028 వరకూ దీనికి ముహూర్తం ఉండకపోవచ్చని అంటున్నారు. ఇప్పుడే పాదయాత్ర చేపట్టినా ఎన్నికలకు ఇంకా సమయం ఎక్కువగా ఉండటంతో దాని ప్రభావం తగ్గిపోతుందనే ఆలోచనతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నారని సమాచారం.అందుకే ఎన్నికలకు ఒకటి లేదా రెండు సంవత్సరాల ముందు మాత్రమే పాదయాత్ర ప్రారంభించే యోచనలో ఉన్నారని చెబుతున్నారు.ఇదిలా ఉండగా, మధ్యలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు , కార్పొరేషన్ ఎన్నికలు పార్టీకి కీలకంగా మారనున్నాయి.ఈ ఎన్నికల్లో వైసీపీ ఎలా ముందుకు సాగుతుంది,ఎలాంటి వ్యూహాలు అమలు చేస్తుందన్నది పెద్ద ప్రశ్నగా మారింది. పైగా జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై కూడా చర్చ సాగుతోంది.ఆయన మోకాళ్ల సమస్యతో పాటు నడుము నొప్పితో బాధపడుతున్నారని

# పేరే మారింది.. సాఫ్ట్‌వేర్ అదే.. సమస్యలు అవే!



హైదరాబాద్,భూమి రైతుకు జీవనాధారం. ఆ భూమి హక్కులే ప్రశ్నార్థకంగా మారితే రైతు జీవితం అస్తవ్యస్త మవుతుంది. తెలంగాణలో భూ సంస్కరణల పేరుతో తీసుకొచ్చిన ధరణి వ్యవస్థ మంచి ఉద్దేశాలతో ప్రారంభమైనప్పటికీ, అమల్లో తీవ్ర వైఫల్యానికి లోనై రైతులను నిస్సహాయ స్థితికి నెట్టింది. ధరణి స్థానంలో భూ భారతి వచ్చినా, సమస్యల పరిష్కారం మాత్రం ఇప్పటికీ దూరంగానే ఉంది. పేర్లు మారాయి, రంగులు మారాయి... కానీ రైతు బాధ మాత్రం మారలేదు.ధరణిని భూ భారతిగా మార్చినప్పటికీ, మౌలిక సమస్యలు అలాగే ఉన్నాయి. ధరణి ద్వారా ఏర్పడిన భూ సమస్యలు ఇప్పటికీ భూ భారతి ద్వారా పరిష్కారం కాలేదు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం దక్కడం లేదు..

రైతులకు మేలు చేయాలని..

బీఆర్?ఎస్ ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే మంచి ఉద్దేశంతో ధరణి వ్యవస్థను ప్రారంభించింది. రిజిస్ట్రేషన్ పూర్తయిన వెంటనే భూమి హక్కులు (టైటిల్) రెవెన్యూ రికా ర్డుల్లోకి బదిలీ చేయాలనే లక్ష్యంతో, సాఫీగా, సమయానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేందుకు స్లాట్ బుకింగ్, తేదీ ఖరారు వంటి విధానాలు ప్రవేశపెట్టింది. కానీ అమల్లో ఘోర వైఫల్యం ఎదురైంది. దీని ఫలితంగా అనేక సమస్యలు తలెత్తాయి. రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొందరికి ఆధార్ కార్డుల్లో తప్పులు పడ్డాయి, మరికొందరికి పాస్? పుస్తకాల్లో పొరపాట్లు చోటు చేసుకున్నాయి. ఆధార్?లో తప్పులను సరిచేసుకునే అవకాశాలు ఉన్నప్పటికీ, భూమికి సంబంధించిన పాస్?బుక్?లో పడ్డ తప్పులను సరిచేయడం మాత్రం కష్టసాధ్యంగా మారింది. కొన్ని సర్వే నంబర్లు నిషేధిత జాబితాలో పడిపోయి, అవసరానికి భూమిని అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. ఒకసారి నిషేధిత జాబితాలో పడిన భూములు ఇప్పటికీ బ్లాక్?లోనే ఉండిపోయాయి.

సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చి..

ఈ ధరణి వైఫల్యమే ప్రధాన కారణంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రైతుల సమస్యలను పరిష్కరిస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి సమస్యలకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగానే గతంలో కలెక్టర్ చేతిలో మాత్రమే ఉన్న అధి కారాన్ని ఇప్పుడు తహసీల్దార్, ఆర్డీఓలకు కూడా విస్తరించారు. అయినా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఆ తప్పులను సరిదిద్దడానికి ఆన్?లైన్?లో ఫిర్యాదులు చేసి చేసి, ఎటు తేలక ఆశలు వదులుకునే స్థితికి రైతులు చేరుకున్నారు. మా ఊర్లో నిస్సహాయులైన ఒక వృద్ధ దంపతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుటే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటన దీనికి నిదర్శనం. ఓ పౌరుడు ఓపిక నశించి తహసీల్దార్?పై కిరోసిన్ పోసి కాల బెట్టిన ఉదంతం కూడా అందరికీ తెలిసిందే. ఒక తహసీల్దార్ బదిలీ అయ్యే రాత్రే దొంగ ప్రొసీడింగ్స్, పాత తేదీలతో నోటీసులు సృష్టించి, అక్రమంగా మ్యుటేషన్లు చేసి పాస్?బుక్స్?పై సంతకాలు పెట్టి లక్షల్లో దండుకున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి.. ఇక లంచం ఇవ్వని రైతుల భూములు ఆక్రమణదారుల పేర్లకు మార్చి, వారి నుంచి లంచాలు తీసుకున్న ఉదంతాలు ఎన్నో.. ఇలాంటి సంఘటనలు దాదాపు ప్రతి గ్రామంలో కనిపిస్తున్నాయి.

సాఫ్ట్‌వేర్ సరిచేయాల్సిందే!

కాంగ్రెస్ ప్రభుత్వం భూ యజమానులందరికీ భూ సర్వే చేస్తామని ప్రకటించడం మంచి నిర్ణయమే. దాని ద్వారా కనీసం 70 శాతం సమస్యలు పరిష్కారమయ్యే అవకాశం ఉంది. కానీ రెండేళ్లు గడిచినా ఆ హామీ అమల్లోకి రాలేదు. ప్రభుత్వం, తలుచుకుంటే భూ సమస్యలను కూడా తక్షణమే పరిష్కరించగలదు కదా? ఇక ఇటీవల వెలుగులోకి వచ్చిన చలాన్ స్కామ్ ద్వారా వ్యవస్థలో అవినీతి ఇంకా కొనసాగుతోందని స్పష్టమైంది. డేటాను తారుమారు చేయగల లోపాలు ఉన్నాయని రుజువైంది. వాటిని తక్షణమే సాఫ్ట్?వేర్ మార్పుల ద్వారా సరిచేయాల్సిన అవసరం ఉంది. వ్యవస్థలో నిజమైన మార్పు రాలేదు.. మ్యుటేషన్లకు లంచాలు, కార్యాలయాల చుట్టూ రైతుల తిరుగడాలు యథావిధిగా కొనసాగుతుండటంతో సమయానికి వ్యవసాయం చేసుకోలేని పరిస్థితి. పైగా అవసరాలకు భూమిని అమ్ముకోలేక, కాలానుగుణంగా దున్నుకోలేక రైతు నిరాశలో కూరుకుపోతున్నాడు. ఇంకెన్నాళ్లు రైతులకు ఈ తండ్లాట?

ప్రజల నమ్మకం కోల్పోతే..

ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎంత సొమ్ము, ఎంత భూమి కూడబెట్టుకోవాలన్న లెక్కలకంటే, ప్రజల మెప్పు పొందేలా పాలన సాగించడమే ముఖ్యం. ప్రజల నమ్మకం కోల్పోతే ఏ రంగు పాస్?బుక్, ఏ కొత్త పేరు కూడా ప్రభుత్వాన్ని కాపాడలేవు. నాయకులు ప్రజల సేవకులుగా ఉండాలి. వారు ప్రవేశ?పెట్టే ప్రతి పథకం వ్యక్తిగత లాభాల కోసం కాకుండా ప్రజల కోసం ఉండాలి. లేదంటే ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వరు. ఆ పరిస్థితి రాకముందే, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి. రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

# ధర్మస్థానంలో అనైతిక తీర్మానం..



తిరుపతి:ప్రజాహితానికి, ధర్మ పరిరక్షణకు మాత్రమే వినియోగించబడాల్సిన దేవస్థానాల ఆస్తులు, భూములు అన్యాక్రాంతం కావడం, దుర్వినియోగమవడం పాత కథే.? ఇది అవిచ్ఛిన్నంగా కొనసాగుతుండడం అందరూ ఎరిగినదే. కానీ, అంతా సవ్యంగానే జరిగినట్లు, అపసవ్యంగా జరపడం వింత.గత ప్రభుత్వ పాలనలో భక్తుల మనోభావాలు దెబ్బతినే అనేక చర్యలకు, అవినీతికి తిరుమల తిరుపతి దేవస్థానం పాల్పడిందని నిత్యం ఘోషిస్తూ, ప్రత్యేక పరిశోధన బృందాలు ఏర్పరచి, న్యాయస్థానాలలో క్రిమినల్ కేసులు వేస్తున్న కూటమి పాలనలో, వైసీపీ హయాంలోనే తోసి పుచ్చిన అభ్యర్థనను తిరగదోడడం, వెనక అనుకున్న కోటి రూపాయల విరాళానికే భూమి ఇవ్వనుండడం విడ్డూరం. దీని వెనుక ఒక చరిత్ర ఉంది. దాన్ని తవ్వి తీద్దాం.

దేవస్థాన సభ్యుడికి లబ్ధి..

నిజానికి తి.తి.దే. సభ్యుడు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని తనకు లబ్ధి చేకూర్చే ప్రతిపాదనలు చేయరాదు. పాలకమండలి ఆమోదించరాదు. అలా చేస్తే సభ్యత్వం రద్దు కావచ్చు. కానీ తి.తి.దే. 'కాటేజ్ డొనేషన్ స్కీమ్' కింద ఆ సంస్థ సభ్యు డొకరు 2005లో చేసిన అభ్యర్థన మేరకు, ఆయనకు తిరుమల బాలాజీ నగర్?లోని ప్లాట్ నం.2 ను కేటాయించినట్లు, అందుకుగాను ?10 లక్షల నుంచి ?50 లక్షలకు పెంచిన విరాళాన్ని చెల్లించమని అదే ఏడాది సెప్టెంబర్ 17న, 2006 జూన్ 07వ తేదీల్లో తెలియజేశారు. అలా చెల్లించకపోవడంతో, 2006 జూన్ 27న ఆమోదించిన తీర్మానం ప్రకారం ప్లాట్ కేటాయింపును రద్దు చేసారు. ఐతే, ఈ వ్యవహారాన్ని ప్రత్యేక కేసుగా పరిగణి?స్తూ 2008 అక్టోబర్ 21న జారీచేసిన ఉత్తర్వు ద్వారా, ప్రభుత్వం తి.తి.దే.?కి వెనకటి కేటాయింపుకు అనుమతి ఇచ్చింది.

నిబంధనలకు విరుద్ధమైనా..

చాలా కాలం తర్వాత 2021 డిసెంబర్?లో, 2022 సెప్టెంబర్?లో జరిగిన తీర్మానాల? ప్రకారం ఆ ప్లాట్? కేటాయింపును పునరుద్ధరిస్తూ, సదరు సభ్యుడిని రూ.1 కోటి విరాళంతో పాటు ప్రారంభ విరాళం రూ.10 లక్షలు వెంటనే చెల్లించి, ప్లాట్ స్వాధీనం చేసుకోవాలని తి.తి.దే. స్పష్టం చేసింది. ఐతే,? అందుకు బదులుగా ఆయన రూ.10 లక్షలు మాత్రమే చెల్లించి, ఆ ప్లాట్ కేటాయింపు 'ఓం శ్రీ నమో వెంకటేశాయ గ్లోబల్ ట్రస్ట్' పేరుతో జారీ చేయాలని అభ్యర్థించారు. దీనిపై తి.తి.దే. అధి కారులు 2023 జనవరి 27న కోటి రూపాయలు చెల్లించాలని, లేకపోతే నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని తెలిపారు. డబ్బు చెల్లించడానికి గడువు పెంచినా, రూ.50 లక్షలు మాత్రమే ఆయన విరాళంగా చెల్లించారు. అయితే నిర్ణీత సమయంలో పూర్తి విరాళం చెల్లించకపోవడం, ట్రస్ట్ పేరుతో కేటాయింపు తి.తి.దే. విధానాలకు విరుద్ధం కావడం కారణంగా, ప్లాట్ పునరుద్ధరణను రద్దు చేస్తూ 2023 ఏప్రిల్ 15న పాలకమండలి తీర్మానించి, ఆ సభ్యుడు ఇచ్చిన డి.డి.లు వాపసు చేసారు. ఐనా, ఆ వ్యక్తి మళ్లీ ప్లాట్ పునరుద్ధరణ కోరుతూ ఆయన మరో అభ్యర్థన చేశారు. దీనిని పరిశీలించిన అధికారులు, ట్రస్ట్ పేరుతో ప్లాట్ కేటాయింపు విధానాలకు విరుద్ధమని స్పష్టం చేసినప్పటికీ, అమలులో ఉన్న విధానాన్ని సవరించి, తనది ప్రత్యేక కేసుగా పరిగణించి, తాను ప్రారంభించబోయే ట్రస్ట్ ద్వారా విరాళం చెల్లించే అవకాశమివ్వాలని ఆయన అభ్యర్థించారు.


మళ్లీ కేటాయించడంతో..

ఈ నేపథ్యంలో, పాలకమండలి 2025 జూలై 22న ఆమోదించిన తీర్మానం మేరకు తి.తి.దే ఆ అభ్యర్థనను ప్రభుత్వ పరిశీలనకు పంపింది. బదులుగా ప్రభుత్వం ఆ అభ్యర్థన తమకు ఆమోదమో కాదో స్పష్టపరచమని తి.తి.దే?ని ఆదేశించింది. దాంతో ఈ విషయం సదరు సభ్యుడు కూడా ఉన్న అంచనాల కమిటీకి నివేదించగా, ఆ అంశం పరిశీలించి, తగు నిర్ణయం కోసం పాలకమండలి ముందు ఆ విషయం ఉంచాలని ఆ కమిటీ సిఫార్సు చేసింది. పర్యవసానంగా మొత్తం నేపథ్యాన్ని, వ్యక్తిగత ప్రయోజనాల ఘర్షణ, 'తిరుమల కొండలపై ఇకపై చేపట్టే ఏవైనా కొత్త నిర్మాణాలు పర్యావరణంపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, వాటి ప్రభావాన్ని తి.తి.దే. నిశితంగా పరిగణించాలి' మొదలైన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యలు సహా, పరిశీలించిన తి.తి.దే. గతేడాది అక్టోబర్?లో జరిగిన పాలకమండలి సమావేశంలో ప్లాట్ నం.2 ను 'ఓం శ్రీ నమో వెంకటేశాయ గ్లోబల్ ట్రస్ట్' పేరుతో మళ్లీ కేటాయించేం దుకు తీర్మానించి, ఆ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని నిర్ణయించింది. విచిత్రంగా ఈ? పాలక మండలిలో ఈ అనైతిక తీర్మానాన్ని ఒక్కరే వ్యతిరేకించారు. ఈ నెల 8న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ కేటాయింపు విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లగా, ఆ కేటాయింపు రద్దు చేయాలని వారు తక్షణమే ఆదేశించడం ఈ తతంగానికి భరతవాక్యం. ఎడమ చెయ్యి తీసి పుర్ర చెయ్యి పెట్టినట్టు తి.తి.దే?. వ్యవహారాలు మరోసారి సాగవని ఆశిద్దాం.

# ఆపరేషన్ సముద్రయాన్...

చెన్నై, చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది.అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నైఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు.డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు.అయితే సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# సీబీఐ కీలకం...



కడప,వైఎస్ వివేకానంద రెడ్డిహత్య కేసు మరోసారి తెరపైకి వచ్చింది.. సిబిఐ ఇప్పటికే విచారణ పూర్తి చేసినట్లు చెప్పిన నేపథ్యంలో కొన్ని రకాల అనుమానాలు వ్యక్తం చేస్తూ వైయస్ సునీత ఇదే సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై ట్రయల్ కోర్టులో పిటిషన్ వేయాలని సూచించడంతో ఆమె కింది కోర్టును ఆశ్రయించారు. అయితే ఆమె లేవనెత్తిన అనుమానాలు, ఆపై నిందితులుగా భావిస్తున్న వారిని విచారించకుండానే సిబిఐ దర్యాప్తు పూర్తి అవ్వడాన్ని ప్రస్తావించారు. కానీ కింది కోర్టు అవేవీ పరిగణలోకి తీసుకోలేదు. దీంతో మళ్లీ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈరోజు విచారణ జరగగా కోర్టు ఆసక్తికరమైన అంశాలను సిబిఐ ని అడిగి తెలుసుకుంది. వచ్చేనెల ఐదుకు విచారణను వాయిదా వేసింది.ప్రధానంగా ఈ కేసులో దర్యాప్తు పూర్తిస్థాయిలో ముగిసింది అని సిబిఐ కోర్టుకు చెబితే.. సుప్రీంకోర్టు ఈ కేసును ఒక కొలిక్కి తెచ్చే అవకాశం ఉంది. సిబిఐ దర్యాప్తు పూర్తిగా జరిగిందా? ఇంకేమైనా దర్యాప్తు చేయాల్సి ఉందా? అని అడిగింది కోర్టు. అయితే సునీత మాత్రం జగన్మోహన్ రెడ్డి దంపతులకు ముందుగానే ఎలా తెలిసింది అనేది సందేహం వ్యక్తం చేస్తూ వచ్చారు. అదే కీ పాయింట్ అని చెప్పుకొచ్చారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్యకు గురయ్యారని జగన్మోహన్ రెడ్డి దంపతులకు ఎవరు చెప్పారు అన్నది సునీత సందేహం. రాజకీయ కోణంలోనే ఈ హత్య జరిగిందని ఆమె ఆది నుంచి సందేహం వ్యక్తం చేస్తూ వచ్చారు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో ట్రైల్ కోర్టుకు సునీత రాగా.. అందరూ కుటుంబ సభ్యులు కావడం వల్లే సమాచారం ఇచ్చి ఉంటారని కోర్టు అభిప్రాయ పడింది. అయితే దీనితో ఏకీభవించలేదు సునీత. అందుకే మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు సుప్రీంకోర్టు సిబిఐ అభిప్రాయం అడిగింది.అంటే వివేకానంద రెడ్డి హత్య కేసులో కీలక ఘట్టం ఆసన్నం అయిందన్నమాట. ఇప్పుడు సిబిఐ తన మనసులో ఉన్న మాటను కచ్చితంగా చెప్పాల్సిందే. సీరియస్ గా విచారణ చేపట్టామని చెప్పాలి. లేకుంటే కొంతమందిని విచారణ చేయాల్సి ఉందని చెప్పాలి. కానీ ఏదో ఒక విషయం మాత్రం స్పష్టంగా చెప్పాలి. అప్పుడే అత్యున్నత న్యాయస్థానం సంచలన తీర్పు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఒకవేళ సిబిఐ మళ్లీ దర్యాప్తును కోరితే మాత్రం అత్యున్నత న్యాయస్థానం సమ్మతించే అవకాశం ఉంది. అయితే ఇప్పుడు సిబిఐ ఏమి చెబుతోంది అనేది హాట్ టాపిక్. ఆ విషయం వచ్చే నెల 5న తేలనుంది.

# మరో ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ

మహబూబ్ నగర్ :కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఈ పథకానికి త్వరలోనే పర్యావరణ అనుమతులు లభించే అవకాశం ఉంది. రూ.4,885 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా వికారాబాద్, నారాయణపేట జిల్లాలోని పలు మండలాలకు సాగు నీరు అందించనున్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో నిర్మించ తలపెట్టిన కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు కోసం 4,200 ఎకరాల భూసేకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. త్వరలోనే ఈ పథకానికి పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశం ఉంది. దీనికోసం రాష్ట్రస్థాయి పర్యావరణ ప్రభావ మదింపు మండలి హైదరాబాద్‌లో సోమవారం సమావేశమైంది. గతంలో జరిగిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ నివేదికలను పరిశీలించి, ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే.. వికారాబాద్, నారాయణపేట జిల్లాల పరిధిలోని కోస్గి, నారాయణపేట, దౌల్తాబాద్, బొంరాస్‌పేట, కొడంగల్, ధన్వాడ, ఊట్కూరు, మక్తల్, మద్దూర్, దామరగిద్ద మండలాల్లోని భూములకు సాగు నీరందుతుంది. భూసేకరణలో భాగంగా ఎకరాకు గరిష్ఠంగా రూ. 20 లక్షల పరిహారం చెల్లించనున్నట్లు ఇంజినీర్లు ఎస్ఈఐఏఎంకు తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం 4,425 చెట్లను తొలగించాల్సి ఉంది. అలా తొలగించిన చెట్ల స్థానంలో కాలువలు, చెరువుకట్టలపై పదింతల చెట్లను పెంచుతామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ ఎత్తిపోతల పథకం కోసం రూ. 4,885 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ మొత్తంతో నిర్మిస్తున్న ఈ పథకంలో 209 మెగావాట్ల సామర్థ్యం గల పంపులను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే పంపుహౌస్‌లు, ప్రెజర్ మెయిన్ల నిర్మాణానికి ప్రభుత్వం టెండర్లు పిలిచి, పనులు అప్పగించింది. పర్యావరణ అనుమతులు మంజూరై, భూసేకరణ పూర్తయితే.. ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేగంగా ముందుకు సాగుతాయి.డిసెంబర్ 8న కాలుష్య నియంత్రణ మండలి, నీటిపారుదల శాఖలు ఈ ప్రాజెక్టు పరిధిలోని రెండు ప్రాంతాల్లో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ సభలు నిర్వహించాయి. ఆ నివేదికల ఆధారంగానే ఎస్ఈఐఏఎం సమావేశం జరిగింది.

## మంత్రి శ్రీధర్ బాబు దృష్టి గోటికార్ కిషన్ జీ పై పడేనా

మంథని: కాంగ్రెస్ పార్టీలో 45 ఏళ్ల సుదీర్ఘ సీనియార్టీ అయినది, మంథని నియోజకవర్గంలో బీసీ నాయకునిగా ఆనాటి శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాదరావు కు అనుచరునిగా, ఇప్పటి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు విధేయుడిగా పనిచేస్తున్న నాయకుడు గోటికార్ కిషన్ జీ,కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితం ప్రారంభించినటువంటి కిషన్ జీ ఇప్పటివరకు ఏలాంటి ఉన్నత పదవి పొందలేదు. కాంగ్రెస్ పార్టీలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షునిగా పనిచేస్తూ శ్రీధర్ బాబు గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తున్న తరుణంలో మంథని మున్సిపల్ పీఠం బిసి జనరల్ కు కేటాయించడంతో ఆయన అనుచర వర్గం ఆయనను కౌన్సిలర్ గా పోటీ చేయాలని ఒత్తిడి పెంచుతున్నారు. ఆయన కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందితే మంథని మున్సిపల్ చైర్మన్ పదవిని అడిగే అవకాశం ఉంది. మంత్రి శ్రీధర్ బాబు దృష్టి గోటికార్ కిషన్ జీ పై పడుతుందా లేదా అని పలువురు చర్చించుకుంటున్నారు.ఇప్పటివరకు ఆయన ప్రజా ప్రతినిధిగా పోటీ చేయలేదు. దాదాపు 60 సంవత్సరాల వయసులో తనకు పోటీ చేసే అవకాశం ఇప్పుడు వచ్చింది.

